BHARATH SAMACHAR DIGITAL

16, సెప్టెంబర్ 2026, బుధవారం

భారత్ సమాచార్

శ్రీలత కుటుంబానికి పీఆర్‌టీయూ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: స్కూల్ అసిస్టెంట్ శ్రీలత ఇటీవల కన్నుమూయడంతో ఆమె కుటుంబానికి పీఆర్‌టీయూ ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. పీఆర్‌టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి, నెల్లికుదురు మండల అధ్యక్షులు సొంటి రెడ్డి యుగేందర్ రెడ్డి బుధవారం శ్రీలత ఇంటిని సందర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీలత మేడం అకాల మరణం బాధాకరమని విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీఆర్‌టీయూ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.

స్వర్గీయ శ్రీలత పీఆర్‌టీయూ సభ్యురాలు కావడంతో సంబంధిత సంఘం నుంచి మంజూరైన రూ.1,00,000 ఇన్సూరెన్స్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు సతీష్ రెడ్డి, యుగేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా సతీష్ రెడ్డి, యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంఘం సభ్యులకు పీఆర్‌టీయూ ఆపద సమయంలో అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, సంతోష్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar